
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# గుర్రం జాషువా రచనల్లో స్త్రీ – ఒక పరిశీలన


Dr. V.K.T.Mahalakshmi, GDC (W), Marripalem

vktmahalakshmi@gmail.com


దళిత కవితోద్యమానికి ఆద్యుడైన జాషువా కవితా పరిధి విశాల విశ్వం. సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను కవిత్వంలో చర్చించిన మేటి కవి శ్రేష్ఠుడు జాషువా. తనను తాను "విశ్వ నరుడు"గా ప్రకటించుకున్న జాషువా మానవతావాది. ఈ అభ్యుదయ వాది, ఆకాశంలో సగమైన స్త్రీల ఉన్నతిని గురించి కూడా అడుగడుగునా చర్చించారు. స్త్రీల ఆవేదనకు అక్షరాకృతి కల్పించారు. మగవారితో దీటుగా నిలబడి, తమ హక్కులు పోరాడి సాధించుకోవాలని ఎలుగెత్తి చాటారు. జాషువా తన ఖండకావ్యం ముందుమాటలో ఇలా పేర్కొన్నారు .

" భయకంపితమై హింసా పీడితమై యున్న సమాజానికి, కవి వాక్కు ఆశాకిరణాన్ని అందించాలి. మిట్టపల్లాల్ని సమం చేసి చూపాలి .హింసిత ప్రజల మూకీ భాషలకు నోరు ఇచ్చి రచ్చకెక్కించాలి....." జాషువా పేర్కొన్న ఆ హింసా పీడత ప్రజల్లో స్త్రీలు కూడా ఉన్నారు. జాషువా గబ్బిలంలో అరుంధతి సుతుడు........

"నాదు కన్నీటి కథ సమన్వయము సేయ
నార్ద్ర హృదయంబు గూడ కొంత వసరంబు" అంటాడు.( పుట :855)

జాషువా స్త్రీల పట్ల ఆర్ద్ర హృదయంతో ఆలోచించినవాడు. స్త్రీలు విద్యావంతులు కావాలని కాంక్షించినవాడు. తరతరాల బానిసత్వం నుంచి స్త్రీలు విముక్తి కావాలని ఘోషించినవాడు. అదేవిధంగా స్త్రీలలో గల బలహీనతలను ఎత్తి చూపటం లో కూడా ఏమాత్రం సంకోచించని నిర్భీతిపరుడు జాషువా. తన రచనల్లో స్త్రీల ప్రస్తావన తీసుకువచ్చాడు. పురుష స్వామ్య కట్టుబాట్లకు తలొగ్గి బతికీడ్చవద్దని, అజ్ఞానంతో మూఢవిశ్వాసాలతో మగ్గిపోవద్దని విద్యావిహీనులుగా మిగిలిపోవద్దని, జ్ఞానవంతులై దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయమని' అడుగడుగునా తెలియచేశారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పితృస్వామ్య వ్యవస్థ స్త్రీని భోగవస్తువుగా భావించింది. ఆకాశంలో సగాన్ని విస్మరించింది. స్త్రీకి విద్యా గంధం అంట కుండా వంటింటికి అతుక్కుపోయేలా బూటకపు నీతులు వల్లించింది. తత్ఫలితంగా

"ఎంత కోయిల పాట వృధయయ్యెనో కదా! చిక్కు చీకటి వనసీమలందు
............ ...................
ఎంత గంధ వాహనమెంత తంగెటి జున్ను
యెంత రత్న కాంతి యెంత శాంతి ప్రకృతి గర్భమందు భగ్నమైపోయెనో
పుట్టరాని చోట బుట్టు కతన.(పుట:880)

అని జాషువా ఏ సందర్భంలో అన్నా,నిన్న మొన్నటి వరకూ స్త్రీల జ్ఞాన నైపుణ్యం ఎందుకూ కొరగాకుండా, జాతి కందకుండా పోయాయన్నది అక్షర సత్యం. జాషువా రాసిన కొన్ని కవితలు సమకాలీన స్త్రీల దీనస్థితిని వ్యక్తం చేస్తే ,మరికొన్ని కవితలు దాన్ని అధిగమించి స్త్రీలు ముందడుగు వేయాల్సిన ఆవశ్యకతను చాటి చెప్పాయి. ఎవరైనా బంధ విముక్తులు కావాలంటే, వారు బంధింపబడిన విషయం ముందు వారికి తెలియాలి .తాము పితృ స్వామిక వ్యవస్థ ఉచ్చులలో చిక్కుకున్నామన్న ధ్యాసే లేకుండా బతికే స్త్రీ జాతికి , "పురుషులకు నెత్తిన కొమ్ములు ఏం లేవు. వారు నీకంటే గొప్పవారు కాదు. ఈ స్వార్థపూరిత సంఘం నిన్ను ఆజన్మ దాస్యం లోకి నెట్టింది . నీకు విద్యను దూరం చేసింది. కళ్ళు తెరిచి జ్ఞానవంతురాలివై మెలగమని" స్త్రీకి వాస్తవ పరిస్థితిని వివరించి చెప్పారు. ఆ దాస్య శృంఖలాలు తెంచుకొని, వ్యక్తిత్వ విలసితులై మెలగమని ప్రబోధించారు జాషువా.

<u>నేను</u> :

పై ఖండికలో జాషువా తన వ్యక్తిత్వం గురించి , తన కవితా వస్తువు గురించి ప్రస్తావించారు.

“తాను తల్లిదండ్రులు లేని బిడ్డలను చూసి బాధపడతానని, తన కలంతో కఠిన చిత్తుల దురాగతాలను కట్టిస్తానని, దొడ్డ పదవులు ఎక్కి గడ్డిమేసెడి వారిని ఎత్తిపొడిచే చిత్తవృత్తి తనదని చెప్పుకున్న జాషువా, ఆ సందర్భంలోనే ఇలా అన్నారు.

"అంగనా మణుల దాస్య క్రూరబంధముల్ చిక్కముల్ చేయార వ్రక్కలించి
అంటరానితనంపు టడుసులో దిగబడ్డ యనుజుల దుఃఖంబు నపనయించి

నవ్య భారత సుధా నగరంబులో జిచ్చు దరికొల్పు ప్రబల శాత్రువుల నణచి
ప్రేమ సంగతమైన విద్యార్థి జగమున నగ్న భావావేశ నదులు మలిపి
సౌఖ్య సౌరభంబు సర్వభూములు నిండ
పాడుకొందు దిశల నాడుకొందు
నిఖిల భువనమెట్లు నిర్ణయించిన నాకు
తరుగు లేదు, విశ్వనరుడ నేను(పుట: 668)

దీనిని బట్టి జాషువా తన రచనల్లో ముందుగా స్త్రీలకు అగ్ర తాంబూలం ఇచ్చారని అవగతం చేసుకోవచ్చు.

వీరు స్త్రీలకు సంబంధించి తాను చెప్పదలుచుకున్న అంశాలను సూటిగా నిర్మొహమాటంగా, నిష్కర్షగా, నిజాయితీగా ఆర్ద్ర హృదయంతో తెలిపారు.

**<u>వంచిత:</u>**

ఈ ఖండికలో జాషువా సమకాలీన స్త్రీల స్థితిగతులను ఆమూలాగ్రంగా చర్చించారు. వాస్తవ పరిస్థితులను ఉన్నదన్నట్టుగా వివరించారు. స్త్రీలు ఎలా వంచించబడుతున్నారో తెలుపుతూనే తమ జీవితాన్ని ఎలా చక్కదిద్దుకోవాలో తెలియజేశారు.

"అమ్మా! భారత నారి! నీ కడుపునందావిర్భవంబంది, నీ
యెమ్ముల్ బిండి సుఖించు పూరుషుల నింకెన్నాళ్లు సేవించి,కా
లమ్ముౕన్ వ్యర్థము చేసుకుందువు? కరాళ స్వార్థ ధర్మాలలో
గమ్మత్తున్ గని పెట్టి స్త్రీ జగము దుఃఖంబు న్నివారింపుమా" (పుట:692 )

నీ కడుపున పుట్టి నీ వల్ల సుఖిస్తున్న పురుషుడికి, ఇంకా ఎంత కాలం సేవలు చేస్తూ నీ కాలాన్ని వృధా చేసుకుంటావు? మగవాడు సృష్టించుకున్న స్వార్థ ధర్మాలలో గమ్మత్తును కనిపెట్టి నిన్ను నువ్వు ఉద్ధరించుకోమని స్త్రీ జాతిని హెచ్చరించారు. ఈ 20వ శతాబ్దంలో, అణు యుగంలో కూడా ఇంకా నువ్వు కళ్ళు మూసి కూర్చుంటే దిక్కులు నిన్ను చూసి పరిహసిస్తాయన్నారు.

"పురుషులు వంట ఇంటి కొరముట్టుగ నిన్ను గణించుచుండ......" (పుట: 693)

పురుషులు నిన్ను వంటింటి పరికరంగా భావిస్తుంటే, తల వాకిలి దాటని పుట్టు ఖైదీవై వారికి ఎందుకు దాస్యం చేస్తున్నావని స్త్రీలను పురుషులు నీ వ్యక్తిత్వాన్ని హరిస్తున్నా

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పాతివ్రత్యం పేరుతో గొంతు కుచ్చు బిగుస్తున్నా, ఎందుకు చెలించవని ప్రశ్నించారు. నీ అందాన్ని పొగుడుతూ నిన్ను ఇన్ని యుగాలుగా కాళ్లతో తొక్కేస్తున్నా, ఆ లోగుట్టు నీవు ఇప్పటికీ తెలుసుకోకపోవడం విచిత్రం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంట్లో స్త్రీలను గడప దాటనివ్వకుండా ఆంక్షలు విధిస్తూ, బయట మాత్రం స్త్రీ స్వాతంత్ర్య ఆవశ్యకతను గూర్చి ఉపన్యాసాలు ఇచ్చే టక్కరులను ఎద్దేవా చేశారు. అలనాటి సతీసహగమన దురాచారాన్ని గుర్తు చేస్తూ, అలాంటి దారుణాలకు తెగబడే పురుషుడు స్త్రీల ఉన్నతి గురించి ఆలోచించడు కాబట్టి, మీ జీవితాలు గురించి మీరే ఆలోచించుకోవాలని స్త్రీలకు సూచించారు.

భర్త మరియు అత్తమామల దౌష్ట్యానికి ఉరివేసుకు చనిపోయే స్త్రీలు, అగ్నికి ఆహుతి అయిపోయే స్త్రీలను కళ్ళముందుంచారు. చిన్నతనంలోనే వివాహమై భర్తను పోగొట్టుకుని, వైధవ్య దావాగ్నిలోపడి అలమటిస్తూ, యౌవన కోరికలు వేధిస్తుండగా, స్త్రీలు పడే వెతలను ఒక మానసిక శాస్త్రవేత్త వలె వివరించారు

ఈ ఖండికలో ఇలా స్త్రీలకు సంబంధించిన సర్వ విషయాలను చర్చించిన జాషువా చివరిగా స్త్రీలకు ఇలా హితబోధ చేశారు.

"అబలయన్న బిరుదు మట్టించి కాంతల
స్వీయశక్తులదిమి చిదిమినారు
సబలయన్న బిరుదు సాధించి హక్కులు
గడన చేసుకొమ్ము కష్ట చరిత" (పుట : 697)

గుర్రం జాషువా స్త్రీల వేదనలనే కాదు, వారి బలహీనతలను బట్టబయలు చేశారు. స్త్రీలు విద్యావిహీనులై అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడుతూ బంగారు నగలే లోకంగా బతుకుతూ, నగల కోసం భర్తతో జగడమాడుతూ, ఇతరుల కలిమిచూసి ఓర్వలేక, వారి మీద లేనిపోని నిందలు వేస్తూ నూతిలో కప్పల్లా బతికే స్త్రీల తీరు మారాలని జాషువా నిష్కర్షగా తెలిపారు.

అద్దం వలె స్వచ్ఛమైన స్త్రీల అంతరంగాలు విద్యకు యోగ్యమని, జ్ఞాన దేవతకు రత్నాగారములని, కాబట్టి బాలికలందరూ చదువుకోవాలని హితవు పలికారు. తన రచనల్లో అడుగడుగునా స్త్రీల దీనావస్థను చర్చించి వారి ఉన్నతికి మార్గ నిర్దేశం చేసిన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గుర్రం జాషువా" ముసాఫరులు" ఖండకావ్యం లో కూడా స్త్రీల బాగోగులు ప్రస్తావించారు. "

<u>ముసాఫరులు:</u>

మానవుల్లో ఆడ మగ అనే రెండే తెగలు ఉన్నాయని , ఆడ తెగ లేకుంటే మగ తెగ కు పుట్టగతులు ఉండవన్నారు. ఆడది లేకుంటే జగానికి శోభ లేదని అయినప్పటికీ, పురుషుడు స్త్రీని ఒక ఊడిగపు యంత్రంగా మార్చాడని, వ్యర్థజీవిని చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనని ఎంత కష్టపెట్టినా, బానిసగా మార్చినా, చెరసాలలో బంధించినా, ఏమాత్రం కోపగించుకొని స్త్రీల వైఖరి మారాలని ఆరాటపడ్డారు.

<u>అల్లుడు:</u>

ఈ ఖండికలో జాషువా సమకాలీన సమాజంలో వివాహితుల వేదనలను, అల్లుడన్న పేరిట మగవాడు చేసే దాష్టికాన్ని అక్షరబద్ధం చేశారు. మగువ పట్ల మగవారు ఎంత రాక్షసంగా ప్రవర్తించినా తప్పు పట్టని సమాజం, మగవాడు తప్పటడుగు వేసినా సమర్ధించే సమాజం, పడతిని పదివేల కన్నులతో పట్టించే ద్వంద్వనీతిని దుయ్యబెట్టారు.

"ఎంత గడ్డి గరచి ఎన్నిండ్లు దూరిన
సంఘ శక్తి నాకు సాయమయ్యె
పడతి గడప దాట పదివేల కనులతో
పట్టి ఇచ్చి బ్రువ్వ తిట్టిపోసె" (పుట: 634 )

పై ఖండికలో కవి వివాహం కాగానే భర్త తన భార్యను తిట్టటానికి ఒక పట్టా లభించినట్టు భావించి ఇల్లాలని వెతల గురి చేసే భర్తల నైజాన్ని వెల్లడి చేశారు. భార్యను కొడుతూ తిడుతూ అది స్త్రీలు పూర్వ జన్మలో చేసుకున్న కర్మమని భర్త నమ్మబలికితే, అదే సత్యమని నమ్మే స్త్రీలను ఇప్పటికైనా కనులు తెరచి వాస్తవ పరిస్థితిని అవగాహన చేసుకోమని హితవు పలికారు.

<u>ప్రబోధము:</u>

ఈ ఖండికలో కవి స్త్రీలకు ఇలా ప్రబోధము గావించారు.

"గడ్డాల్ మీసములున్నవారమనుచున్ గర్వించి మీ నైపుణుల్
గొడ్డుంబోవగ పూరుషుల్ నెరపు యుక్తుల్ నమ్మి సేవించుచున్ గుడ్డలు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

దొడ్డనగల్ ధరించుకొని షోకుల్ జేసి మోదింతువా
బిడ్డా! యెంతటి వెర్రిదానవు కళా విశ్వంబు వీక్షింపుమీ" (పుట: 649)

"నీ కడుపున జన్మించుచు
నీ కమ్మని పాలు ద్రావి నెగడిన మగవా
డే కారణమున ఘనుడని
యూ కొట్టితివతని వంచనొక్తి స్ఫురణల్ "(పుట 638)

స్త్రీ అంటే శరీరమని, ఆ శరీరం అందంగా కనిపించడానికి నగలు అలంకరించుకోవాలని, షోకు చేసుకోవాలనే ధ్యాసను తరతరాలుగా స్త్రీలలోజీర్ణింప చేసిన పురుషుల మోసాన్ని తెలుసుకుని కనులెత్తి కళావిశ్వాన్ని వీక్షించమన్నారు. స్త్రీలు అనేక రంగాల్లో రాణించాలనే ఆకాంక్షని పై పద్యంలో అక్షర అక్షరంలో పొందుపరిచారు.

" నీవింటంబడి యుండు మేనొకడ సంధింతుం బ్రజా శ్రేయమున్ ...."(పుట: 639 )
ఈ పద్యంలో కవి భర్త పాద సేవతో పరలోక ప్రాప్తి కలుగుతుందని నమ్మించిన పురుషుని మోసాన్ని, అర్థం చేసుకుని వాగ్దేవితో ఎప్పుడు సహవాసం చేస్తా వంటూ ప్రశ్నించి, ఉన్న స్థితిని స్త్రీలకు ఎరుక పరిచి ఉన్నతంగా జీవించమని ఉద్బోధించారు .

<u>నేటి నెలత:</u>

ఈ ఖండికలో కవి స్త్రీలు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని విద్యావంతురాలవుతున్న క్రమాన్ని బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టిన వైనాన్ని,కళా రంగాల్లో స్త్రీలు అడుగుపెడుతున్న తీరుని చక్కగా తెలియజేశారు.

"గ్రహియించినది నేటి కామినీ తిలకంబు బురఖాల కెరయైన బుద్ధి బలము
తెలిసికొన్నది నేటి కలిగి ముద్దుల గుమ్మయుబ్బించు గాధలందున్న కిటుకు
అర్థమైనది నేటి అంబుజాతాస్యకు లేలేత బుడత పెండ్లింట్ల సేగి
ఆకళించినది నేడమలోక్తి చాతుర్య పసిడి సొమ్ముల రిత్త బరువుచేటు
కాంత మగవారితో చేయి గలపకున్న
తలపనేల యనర్థంబు తప్పదనుచు
భారత క్షోణీ చిత్తంబు కోరగింప
కలము బట్టినదీనాటి వెలది మిన్న" పుట 638.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఇలా జాషువా స్త్రీల జీవితాలను అనేక కోణాల నుంచి పరిశీలించారు. స్త్రీల కోసం మనసు పెట్టి ఆలోచించారు. వారి సమస్యల పట్ల ఆవేదన చెందారు. స్త్రీల సమకాలీన స్థితి గతులను చర్చించారు. స్త్రీలు తమ బలహీనతల నుంచి బయటపడాలని హితవు పలికారు.

పురుషుల చేతిలో కీలు బొమ్మలుగా మారిన వారి జీవితాలలో వెలుగు రావాలని ఆకాంక్షించారు. పరదా బతుకుల బానిసత్వం నుండి స్త్రీలు బయట పడాలని, విద్యా ఫలాలు అందుకుని ఉన్నతంగా ఎదగాలని వివిధ రంగాల్లో రాణించాలని దిశా నిర్దేశం చేశారు.

ఉపయుక్త గ్రంథం

1.జాషువా( సర్వలభ్య రచనల సంకలనం)
సంపాదకులు :
యం.వి.రాయుడు
టి. శ్యామ నారాయణ
మనసు ఫౌండేషన్.